విశాలాంధ్ర
విజయనగరం
మంగళవారం 8, అక్టోబర్ 2024

ఉపాధి హామీ పథకం అమలుపై ఎంపీడీవో రామకృష్ణ సమీక్ష

విశాలాంధ్ర-బాడంగి: మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు. ఇటీవల నిర్వహించిన గ్రామసభల ద్వారా గుర్తించిన పనులపై ఎంపీడీవో రామకృష్ణసమీక్షించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆ శాఖ అధికారులు తో మాట్లాడి గ్రామీణ ఉపాధి పథకం పనులపై చేపట్టవలసిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ లో నిర్వహించాల్సిన అంశాలు 2025-2026 ఆర్థిక సంవత్సరం కి గుర్తించాల్సిన పనులు గూర్చి సమీక్ష నిర్వహించటం జరిగింది.ఇందులో ఎంపిడిఓ. విజయలక్ష్మి పలువురు ఉపాధి హామీ పథకం,సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు. ఉపాధి పథకం పనులు మండల సక్రమగా నిర్వహించే విధంగా అధికారులంతా పనిచేయాలని అన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ గా భాస్కర్‌రావు, రీ సర్వే డీటీగా బీటీఆర్ కె నాయుడు బాధ్యతలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండల డిప్యూటీ తహసీల్దార్ గా జివి భాస్కర్ రావు సోమవారం నాడు భాద్యతలు స్వీకరించారు. ఈయన తెర్లాం మండలం నుండి బదిలీపె వచ్చారు. మెరక ముడిదాం మండల డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేసిన గిరిధర్ కు రామభద్రపురం మండలం బదిలీ అయ్యింది. అలాగే భూ రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ గా బిటిఆర్ కె నాయుడు కూడా సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఇరువురు డిటిలుకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ కాలువలు రోడ్ల పైనే విచ్చలవిడిగా చెత్త వేస్తే కేసులు నమోదు

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ ప్రజలు వ్యాపార వర్గాలు విచ్చలవిడిగా మున్సిపల్ కాలువలు రోడ్ల పైన చెత్తను వేస్తే కేసులు తప్పవని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి ,పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో వెలమ వారి వీధి, గాంధీ బొమ్మ, చీపురుపల్లి వీధి, శ్వేతా చలపతి స్కూల్ రోడ్డు, మెయిన్ రోడ్డు మరియు మున్సిపల్ మార్కెట్ ఏరియాలలో పర్యటించారు. వెలమ వారి వీధిలో రోడ్డుకు ఆనుకుని ఉన్న షాపుల వాళ్ళు చెత్తలను కాలువలలో మరియు రోడ్ల పైన వేస్తున్నట్టుగా గుర్తించి వారికి జరిమానాలు విధించి, కేసులు ఫైల్ చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి కి ఆదేశించారు. శ్వేత చలపతి స్కూలు వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద చెత్తలు వేస్తున్న వారికి హెచ్చరించారు, మున్సిపల్ మార్కెట్ ఏరియాను పరిశీలించి బ్లీచింగ్ జల్లించాలని వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఆదేశించారు.

వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం : పంచాయతీ అభివృద్ధిలో భాగంగా వార్డు సభ్యుల సహకారం అవసరమని గజపతినగరం జడ్పిటిసి గార తౌడు అన్నారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీలు పట్టుగొమ్మలని అభివ ృద్ధికి సంకేతాలు అని అన్నారు అలాగే ఎంపీడీవో బి కళ్యాణి మాట్లాడుతూ లేఅవుట్లకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సుగుణాకర్ రావు శిక్షకులు జనార్దన్ రావు మరియు పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ క్రమంలో ఉన్న భవనం నుండి జారిపడి పెయింటర్ మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వేపాడ మండలం చిన గుడిపాల గ్రామానికి చెందిన మారడపూడి గణేష్ (సుమారు 40), రోజువారి పెయింటర్ కూలి అనుసరిస్తూ భార్య సంతోషి తో జీవనంసాగిస్తున్నాడు. ఆ క్రమంలోనే ఎస్.కోట పట్టణంలో కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఉన్న నిర్మాణ క్రమంలో ఉన్న భవనంలో పెయింటర్ వృత్తి కొరకు ఒక కాంట్రాక్టర్ క్రింద పనిచేస్తున్నాడు ఈ సమయంలో నిర్మాణ క్రమంలో ఉన్నటువంటి భవనం రెండవ అంతస్తుపై నుండి జారిపడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎస్ కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో దేవాంగుల వీధిలో నివాసం ఉంటున్న నారంశెట్టి మృత్యుంజయరావు(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.. డాక్టర్స్ ని కలిసి మందులు వాడుతున్నప్పటికీ, ఎప్పుడు ఎలర్జీ లక్షణాలు కారణంగా నొప్పులతో బాధపడుతుండేవాడని ఆదివారం అర్ధరాత్రి బొబ్బిలి పట్టణంలోని మేదర బంధ దగ్గరలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.అనంతరం మృతుని కుమారుడు నారంశెట్టి రామచంద్రమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సైఆర్. రమేష్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబానికి అందజేశారు. మృత్యుంజయరావు మృతిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ విలేకరులు తెలిపారు.

వరి పంటకు ఆకు ముడత తెగుళ్లు ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర-బాడంగి: మండలం సాగు చేసిన వరి పంటకు ఆకుముడత. తెగులు సోకడంతో రైతులు ఆందోళన చేస్తున్నారు. మండలంలో రైతులు అధిక విస్తరణ లో వరి పంట సాగు చేయడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ పంటకు పలు తెగుళ్ల సోకడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమే వ్యవసాయ అధికారి శిరీష దృష్టి తీసుకెళ్లగా ఆమె సోమవారం పలు గ్రామాల్లో సాగుచేసిన వరి పంటను పరిశీలించారు. ముఖ్యంగా వరి పంట పొలాల్లోని ఇప్పుడు ఎక్కువగా పాము పొడ తెగులు మరియు ఆకుముడత గమనించడం జరిగిందని తెలిపారు .ఆకుముడత నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 2 మిల్లీ గ్రాములు, లీటర్ నీటికి అలాగే పాము పొడ తెగులు నివారణకు హెక్సా కొనజోల్ 2 మిల్లీ గ్రాములు ,లీటర్ నీటికి పిచికారి చేయాలని సూచించారు, 200 లీటర్ల మందు ద్రావణం ఒక ఎకరాకి సరిపోతుందని తెలిపారు. బాడంగి గ్రామంలో వెన్నెల జయలక్ష్మి మరియు తాన్న రామారావు గారి పొలాలు పరిశీలించడం జరిగింది, వీఏఏ జయలక్ష్మి సిబ్బంది మరియు రైతులు ఇందులో పాల్గొనడం జరిగింది .

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పలు వినతులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు తమ సమస్యలను వినతి రూపంలో కమిషనర్ పి. నల్లనయ్యకు అందజేశారు. మొత్తం 4 వినతులు వచ్చాయి. వాటిలో ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 3 వినతులు, రెవెన్యూ విభాగానికి సంబంధించి 1 వినతి వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన వినతులు పరిష్కరించే దిశగా కృషి చేయాలని సంబంధిత విభాగాధిపతులకు కమిషనర్ పి.నల్లనయ్య ఆదేశించారు. 55 వ నెంబర్ సచివాలయ పరిధిలో వీధి దీపాలు వెలిగించడం లేదని, అలాగే 7వ నంబరు సచివాలయ పరిధి జమ్ములో కాలువలు ఏర్పాటు చేయాలని, 37 నెంబర్ సచివాలయాల పరిధి లో అంబేద్కర్ భవనం నిర్మాణానికి పనులు పూర్తి చేయాలని కోరుతూ వినతల వచ్చాయి. అలాగే రెవెన్యూ విభాగానికి సంబంధించి షాపు రూము లు లీజు విషయమై వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మన వైభవాన్ని చాటిచెప్పే విధంగా విజయనగరం ఉత్సవాలు

రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

ఉత్సవ వేదికలను, సిరిమాను తయారీని పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం వైభవాన్ని, సంస్కృతిని చాటి చెప్పే విధంగా ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎం ఎస్ ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చెప్పారు. ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్‌తో కలిసి సోమవారం పట్టణంలోని ఉత్సవ వేదికలను పరిశీలించారు. మంత్రి ముందుగా శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు అధికారుల లాంచనాలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణాన్ని, క్యూ లైన్లు ను మంత్రి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం హుకుంపేట వెళ్లారు. అక్కడ సినిమాను తయారీని మంత్రి పరిశీలించారు. పూజరులుతో చర్చించారు. సిరిమానుని అమ్మవారి ఆలయం దగ్గరికి వీలైనంత వేగంగా తరలించాలని మంత్రి కోరారు. ఇరుసుమాను, రథాలను కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం మెగా ఈవెంట్ జరిగే అయోధ్య మైదానానికి మంత్రి చేరుకున్నారు. 13,14 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించే మెగా ఈవెంట్ పై, సంబంధిత వేదికల ఇన్చార్జిలతో చర్చించారు. ఈవెంట్ కు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.

వైభవాన్ని చాటిచెబుతాం : మంత్రి కొండపల్లి

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ మన జిల్లా వైభవాన్ని చాటిచెప్పేవిధంగా విజయనగరం ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సిరిమానోత్సవానికి సంబంధించి భక్తులకు ఎటువం టి ఇబ్బందులు రాకుండా పక్కా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అమ్మవారి పండుగకు లక్షలాది మంది భక్తులు విజయనగరం చేరు కుంటారని, వారు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూస్తామని అన్నారు. పోలీసులు సోదర భావంతో మెలిగి, భక్తులకు సహ కారం అందించాలని కోరారు. భక్తులతో అనుచితంగా ప్రవర్తించ వద్దని సూచించారు. అలాగే ఈ ఏడాది సిరిమాను ఉత్సవంలో వివిద మార్గాల ద్వారా సేవలందించేందుకు ఆయా కమిటీల సభ్యులకు టీ షర్టులను కేటాయించనునట్లు తెలిపారు. ఉత్సవాలకు సంభందించి 13న భారీఎత్తున ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 14 న యువత, ప్రేక్షకులు మెచ్చేవిధంగా మెగా ఈవెంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సిరిమాను ఉత్సవానికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించామని మంత్రి తెలిపారు.

ఉచిత దర్శనాలు : ఎమ్మెల్యే

ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతిరాజు మాట్లాడుతూ భక్తులందరూ అమ్మవారిని దర్శించుకునేలా ఈ ఏడాది ఉచిత దర్శన ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. పర్యటనలో జెసి ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ త్రినాధరావు, ఆర్‌డిఓ డి.కీర్తి, ఈఓ డివివి ప్రసాదరావు, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, డిఆర్‌డిఏ పిడి కల్యాణచక్రవర్తి, ఆర్ అండ్‌బి ఎస్‌ఈ కాంతిమతి, ఏపిఈపిడిసిఎల్ ఎస్‌ఈ లక్ష్మణరావు, సిపిఓ పి.బాలాజీ, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి సుధారాణి, మెప్మా పిడి శ్రీనివాసరావు, డిఎస్ఓ వెంకటేశ్వర్రావు, ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు, ఐవిపి రాజు తదితరులు పాల్గొన్నారు.

సీతంలో కరెంట్ ట్రెండ్స్ ఆఫ్ జాబ్స్ ఎన్డ్ ఎక్స్పీరియన్సెస్ అంశం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో ఉన్న సీతం కళాసాల లోకరంట్ ట్రెండ్స్ ఆఫ్ జాబ్స్ ఎన్డ్ ఎక్స్పీరియన్సెస్" అనే అంశం పై ఉమ్మయ్ హేని (క్వాలిటీ స్పెషలిస్ట్, అమెజోన్ మేప్స్)విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా ఉమ్మయ్ హేని (క్వాలిటీ స్పెషలిస్ట్, అమెజోన్ మేప్స్) విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనేజ్మెంట్ స్టడీస్ కు చెందిన విద్యార్దులకు కూడా టెక్నికల్ విభాగం లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. డేటా విశ్లేషకులు, వ్యాపార విశ్లేషకులు, ఉత్పత్తి, ప్రాజెక్ట్, ఐటీ మేనేజర్ మొదలగు ఎన్నో ఉపాది అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతీ మెనేజ్మెంట్ విద్యార్ది కుడా టెక్నికల్ స్కిల్స్ నేర్చుకుంటే మంచి ఉపాది అవకాశాలు పొందగలరని తెలిపారు. కళాసాల డైరెక్టర్ డా? మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్యార్దులకు వ్యాపారానికి అవసరమైన టెక్నికల్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ప్రాజెక్టలను నిర్వహించడం వివిధ వ్యాపార సందరాలేలో వ్యూ హాత్మక నిర్ణయాలు తీసుకోవడం వంటి నైపుణ్యాలను సంస్ద అందిస్తుందన్నారు. సీతం ప్రిన్సిపల్ డా? ద్వివేదుల రామమూర్తి మాట్లాడుతూ బీబీఏ తరువాత విద్యా ర్దులకు లాజిస్టిక్స్, ప్రొక్యూర్మెంట్ మరియు సప్లై చైన్ కోఆర్డినేషన్, ప్రపంచ వ్యాపార కార్యకలాపాల నిర్వహణ, ఎగుమతి/దిగుమతి కార్యకలాపాలు లేదా అంతర్జాతీయ మార్కెటింగ్ లలో ఉపాది అవకాశాలు పొందవచ్చునన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మెనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డా? యస్ వరూధినీ మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్యార్దులలో వ్యాపార నైపుణ్య అభివృద్ది కోసం బిజినెస్ కమ్యూనికేషన్ క్లబ్స్, రోల్ ప్లేస్, బిజినెస్ ఏక్టివిటీస్, పారిశ్రామిక సందర్శనలు వంటి కార్యక్రమాలను కళాసాల నిర్వహి స్తాదన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఉపాధ్యాయులు, కళాసాల విద్యార్దులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపన ద్వారా ముగిసింది.

గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను ఉద్యోగాల్లో కొనసాగించాలి

ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లును ఉద్యోగాల్లో కొనసాగించాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఎ.పి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధర్యంలో జిల్లా కన్వీనర్ రవీంద్ర, కో- కన్వీనర్లు మోహన్, ఆదిత్య, కుమారి, దేవిల నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో 2 లక్షల అరవై వేల మంది వాలంటీర్లు అందరికీ న్యాయం చేస్తారని ఎన్నో ఆశలు పెట్టారు, ఆ ఆశలు నమ్మివాలంటీర్లు ఎన్ని రాజకీయ ఒత్తిళ్ళకి గురి చేసిన కూటమి ప్రభుత్వం గెలుపుకోసం వారి వంతుగా కృషి చేసారని తెలిపారు. వాలంటీర్ల ఆశల్లో నీళ్ళు చల్లకుండ వారి ఆవేదన అర్థం చేసుకుని ఉద్యోగాల్లో కొనసాగించాలన్నారు. 2019 లో సచివాలయ వ్యవస్థ కంటే ముందుగానే వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతి యువకులను వాలంటీర్లుగా నియమించి వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేడయంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా సేవలు చేయడం జరిగిందనీ, అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం వలన వాలంటీర్లు ఆవేదన చెందుతున్నారన్నారు. నాలుగు నెలలుగా ప్రభుత్వం నుండి గౌరవ వేతనం కూడా చెల్లించకపోతే ఎందరో మహిళలు ఆ గౌరవ వేతనం మీదే కుటుంబంలో కొంత ఆర్థిక ఇబ్బందులను నెట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో అటెండెన్స్ కూడా వేసుకొనే అవకాశం కల్పించడం లేదనీ అన్నారు. ఎన్నికలకు ముందు వాలంటీర్స్ అందరికి న్యాయం చేస్తామని నెలకు పదివేల రూపాయలు గౌరవ వేతనం పెంచి ఇస్తామని వాలంటీర్లు అందరికి సమా జంలో మంచి గుర్తింపు గౌరవం వుండే పద్ధతిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆ హామీ మరిచిపోవద్దు అని గుర్తు చేశారు. అలాగే ఎన్నికల సమయంలో గత ప్రభుత్వ రాజకీయ నాయకులు ఒత్తిడి చేసి బలవంతపు రాజీనామాలు చేయించడం వల్ల చాలా మంది వాలంటీర్స్ ఒత్తిళ్ళకి తట్టుకోలేక బలవంతంగా రాజీనామాలు చేసారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని మరచిపోకుండా వాలంటీర్స్ అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనం పదివేల రూపాయలు ఇప్పించాలని, గత నాలుగు నెలలుగా ఉన్న బకాయి గౌరవ వేతనాన్ని విడుదల చేయించాలని, రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను మన్నించి తిరిగి విదుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వానికి సేవ చేయాలి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్ ఉద్యోగాల్లో చేరిన వాలంటీర్లు భవిష్యత్తుకు భరోసా కల్పించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు, జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు, క్లాప్ వెహికల్ డ్రైవర్లు యూనయన్ జిల్లా అధ్యక్షుడు పొడుగు రామకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.కామేష్, తుపాకుల శ్రీను మరియు విజయనగరం 60 సచివాలయల వాలంటీర్లు పాల్గొన్నారు.

భవాని భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

డిపో మేనేజర్ రమేష్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట మండలం భవాని భక్తుల కొకు స్థానిక శృంగవరపుకోట డిపో నుంచి విజయవాడ కు ప్రత్యేక బస్సులు నడుపుచున్నట్లు డిపో మేనేజర్ కె. రమేష్ ఒక ప్రకటన లో తెలియ చేశారు. భక్తుల కోరిక మేరకు ప్రత్యేక ప్యాకేజీ ల తో బస్సులు వారు కోరిన ఆలయాలు ద్వారకాతిరుమల, ద్వారపూడి, అన్నవరం మరియు సింహాచలం భక్తుల సౌకర్యార్ధం పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ మరియు అల్ట్రా డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయబడునని తెలిపారు. ప్యాకేజీ బస్సు లు కావలసిన వారు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు (1). సూపరింటెండెంట్ శ్రీ వెంకట రావు :7382923679, (2) డెప్యూటీ సూపరింటెండెంట్ సన్నిబాబు : 9490583579. కావున ఈ సదవకాశాన్ని వినియోగించు కొని సుఖం సురక్షిత ప్రయాణానికి పేరు గాంచిన ఆర్టీసీ ని ఆదరించ వలసినదిగా డిపో మేనేజర్ కె. రమేష్ విజ్ఞప్తి చేశారు.

ప్రజా వినతుల పరిష్కార వేదికకు 161 వినతులు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజా ఫిర్యాదుల విభాగానికి వచ్చిన వినతులకు నాణ్యమైన, ఖచ్చితమైన సమాధానాలు ఇవ్వాలని, రీ ఓపెన్ చేసే పరిస్థితి లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. వినతులు వచ్చిన రోజే అధికారులు ఓపెన్ చేయాలని, ఎక్కువగా రెవిన్యూకు చెందిన వినతులే వస్తున్నాయని, తహసిల్దార్లు ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సోమవారం ప్రజా వినతులు పరిష్కార వేదికలో భాగంగా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 161 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 102, వినతులు అందాయి. పింఛన్లు మంజూరుచేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 25 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 14, పంచాయితీ శాఖకు 06, విద్యాశాఖకు 4 అందగా, డి.పి.ఓ కు 10, వైద్యశాఖకు 4 అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపండి

-యుఎన్ఓ కలుగజేసుకోవాలి -వామపక్షాల డిమాండ్

ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి.శంకరరావు, నాగభూషణం మాట్లాడుతూ ఇజ్రాయిల్ గత సంవత్సరం నుండి పాలస్తీనా పై జరిపిన దాడులు కారణంగా 85 వెల మంది వరకు పాలస్తీనా పౌరులు మరణించడం జరిగిందన్నారు.పాలస్తీనా భూభాగాలపైన, పాఠశాలలు, మసీదులు పై వైమానిక దాడులతో వేలాది మందిని పొట్టను పెట్టుకున్నారన్నారు. ఇజ్రాయిల్ కు అమెరి కా ఆయుధాలు సప్లైచేసి ఈ యుద్దాలకు కారణం అవుతున్నదన్నారు. ఈ యుద్ధం కారణంగా మన దేశంలో ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా భారత్ కు పశ్చిమాసియా దేశాల నుండి ఆయిల్ దిగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయి, యుద్ధం కారణంగా క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయన్నారు. వెంటనే ఐక్య రాజ్య సమితి కలుగజేసుకొని శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇజ్రాయిల్ దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.రమణమ్మ, కే.సురేష్, ఆనంద్,చిన్నారి, ఇరు పార్టీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్, వార్డ్ మెంబర్ల మండల స్థాయి శిక్షణ లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శృంగవరపుకోట: శృంగవరపుకోట మండల కేంద్రంలో గల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు రెండు రోజుల మండల స్థాయి శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ ృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. ఈపిడిఓ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ కి రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గ్రామ సభ పరిరక్షణ, తనిఖీ అధికారాలు, చెల్లింపుల విధివిధానాలు పంచా యతీ కార్యదర్శి అధికారాలు విధులు బాధ్యతలు, గ్రామాల్లో పారిశుద్యం, పంచాయతీలకు సొంత ఆదాయ వనరులు, త్రాగునీటి సరఫరాలో గ్రామపంచాయతీ పాత్ర, వీధిదీపాల ఏర్పాటు నిర్వహణ గురించి చర్చిస్తామని అలాగే రెండవ రోజు గ్రామ పంచాయితీల ఆర్థిక వ్యవహారాల నిర్వహణ,భవన నిర్మాణ అనుమతుల నియమాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు మరియు పంచాయతీ ఆస్తులు మరియు వాటి పరిరక్షణ గురించి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంది సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి,సర్పంచ్ గనివాడ సంతోసి కుమారి ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్స్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రామభద్రపురం లో ప్రజా దర్బారు

ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర- రామభద్ర పురం : ప్రజా సమస్యల పరిష్కారాని కై రాష్ట్ర ప్రభుత్వము మంగళవారం 10 గంటలకు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా దర్బారు కార్యక్రమము నిర్వహించబడుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. సోమవారము మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో తెలియజేసుకోవాలని కోరారు. సమస్యను ఆన్లైన్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పంపించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఎవరు కూడా ఆ ధైర్య పడకుండా సమస్యలను నేరుగా తెలియ జేసుకోవచ్చని అన్నారు. అలాగే గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా తాత్సారం చేసిందని అన్నారు, పెండింగ్ బిల్లు పరిశీలించి వాటిని కూడా ఈ ప్రభుత్వము చెల్లించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం కింద 26 కోట్లు మంజూరు చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. నియోజకవర్గంలో అందరికీ తాగునీరు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు కరణం విజయభాస్కర్, రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కౌన్సిల్ అనుమతితో తుది లోగో ప్రకటన

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం నగరపాలక సంస్థ ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా లోగో రూపొందించాలన్న విజయనగరం నగరపాలక సంస్థ పిలుపు మేరకు పలువురు స్పందించి నాలుగు లోగోలు రూపొందించిన విషయం తెలిసిందే. అయితే వాటిని వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు చేపట్టిన ప్రక్రియలో 1వ నెంబర్ లోగోకు 40 మంది అనుకూలంగా, 2వ నెంబర్ లోగోకు 2,312 మంది అనుకూలంగా, 3వ నెంబర్ లోగోకు 282 మంది అనుకూలంగా, 4వ నెంబర్ లోగోకు 20 మంది అనుకూలంగా తమ అభిప్రాయా లని వెల్లడి చేశారు. పై విషయాన్ని ఉటంకిస్తూ తుది లోగో ఎంపిక నిర్ణయానికై కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లి, కౌన్సిల్ అనుమతితో తుది లోగోను ప్రకటిస్తామని పత్రిక ప్రకటన ద్వారా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు.

సిబిఎం గర్ల్సస్కూల్ ను అమ్మిన వారి పై, కొనుగోలు చేసిన వారి పైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో డిఆర్ఓ కి వినతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బొబ్బిలి పట్టణం లో సుమారు 110 సంవత్సరములు చరిత్ర కలిగి ఉన్న సి బి ఎం బాలికల ఉన్నత పాఠశాల స్థలం సుమారు 1ఎకరం 20సెంట్లు భూమి సి బి ఎం ట్రస్ట్ కాకినాడ వారు బొబ్బిలి లో ఉన్న వైస్సార్సీపీ ముఖ్య నాయకుడికి ఎవరికీ తెలియకుండా తప్పుడు మార్గంలో 2023లో సుమారు 9నెలలు క్రితం విజయనగరం జిల్లా చీపురుపల్లి లో డాక్యుమెంట్ నెంబర్ 5671/2023లో రిజిస్ట్రేషన్ చేయడం దుర్మార్గమని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నాగభూషణ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ అనిత కు వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా నాగభూషణ్ మాట్లాడుతూ సిబిఎం స్కూలును అమ్మిన వారి పైన కొనుగోలు చేసిన వారి పైన తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టాలని పట్టణ నడిబొడ్డున ఉండి ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచిన సీబీఎం స్కూల్ ఎవ్వరికీ తెలియకుండా చీపురుపల్లిలో రిజిస్ట్రేషన్ చేయడంలో అధికారుల పాత్ర ఉందన్నారు. సిబిఎం స్కూల్ టైటిల్ డీడ్ ప్రకారం 20సెంట్లు స్థలం 1558.9 చదరపు గజాలు. గజలలోకి మర్చి రిజిస్ట్రేషన్ చేయటం లో బొబ్బిలి సబ్ రిజిస్టరు బొబ్బిలి ఎం ఆర్ ఓ బొబ్బిలి ఆర్డిఓ చీపురుపల్లి సబ్ రిజిస్టర్ యొక్క హస్తం ఉన్నదని తెలియజేశారు. బొబ్బిలి సిబిఎం చర్చి కి సంస్థకు సంబందించికొన్ని వేల మంది ఉన్నప్పటికీ ఎవరి కి ఎరకమైన ఇనార్మేషన్ ఇవ్వకుండా సి బి సి ఎన్ సంస్థరహస్యంగా రిజిస్ట్రేషన్ చేయటం సుమారు 100కోట్లు విలువ చేసే సిబిఎం స్కూల్ భూము ను కోమటిపల్లి లో ఉన్న పనికిరాని విలువ లేని భూములుతో బాధలయింపు చేసాము కొనుగోలు చేయలేదు అని పత్రిక ముఖముగా తూముల భాస్కరరావు చెప్పటం హాస్యస్పదంగా ఉందన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందించే ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను కారు చావుకగా కొనుగోలు చేయటం చట్టరీత్యా నేరం.. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉద్ర ృతంచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబ్జి ,గౌరీ శంకర్, దుర్గ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కళా వెంకటరావుకు పండగ ఆహ్వానం...

విశాలాంధ్ర-చీపురుపల్లి : విజయనగరంలో జరగనున్న శ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి మూడు రోజుల పండగ ఉత్సవాలకు కుటుంబ సభ్యులతో హాజరుకావాలని ఆలయ అధికారులు చీపురుపల్లి శాసనసభ్యులు కళా వెంకట్రావు కలిసి సోమవారం నాడు తార పత్రికను అందజేశారు. ఈనెల 13 14 15 తేదీలలో విజయనగరంలో జరగనున్న శ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు ఎమ్మెల్యే కలా వెంకట్రావు కుటుంబ సభ్యులతో పాటు హాజరై పండగ వేడుకల్లో పాల్గొనాలని ఈ సందరరేగా ఆలయ అధికారులు కళా వెంకట్రావుని కోరారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి : సిపిఎం

విశాలాంధ్ర-బొబ్బిలి : గత సంవత్సరం నుండి పాలసీమ గాజాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తూ చిన్నపిల్లలు ఆడవాళ్లను సైతం వేలాది మందిని చంపించిన ఈ దుర్మార్గాన్ని ఖండిస్తూ పట్టణం కోరాడ వీధి సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శంకర్రావు మాట్లాడుతూ ఇజ్రాయిల్ గత సంవత్సరం నుండి పాలస్తీనా భూభాగాలపైన, లెబనాన్ పైన ఆసుపత్రులు, పాఠశాలలు, మసీదులు పై వైమానిక భూతాల దాడులతో వేలాది మందిని చంపుతున్నది. ఇరాన్ అధ్యక్షుని చంపింది. ఈ విధంగా పచ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తలు పెంచుతుంది. ఇజ్రాయిల్ కు అమెరికా ఆయుధాలు సప్లై చేసి ఈ యుద్ధాలకు కారణం అవుతున్నది దీనివల్ల భారతదేశంలో ధరలు పెరిగి సామాన్యప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దుల్లోకి పోయే పరిస్థితి ఉంది. ముఖ్యంగా భారత్ కు పచ్చిమాసియా దేశాల నుండి ఆయిల్ దిగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయి ఈ ప్రాంతంలో ఈ యుద్ధం పెరిగితే మన పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని అన్నారు. తక్షణమే ఇజ్రాయిల్ దాడులు ఆపాలని సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందని అన్నారు. శాంతిని కాపాడాలని ప్రజలు ఈ యుద్ధాలను వ్యతిరేకించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు బి. యుగంధర్ జి. రామారావు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కు అభినందనలు తెలిపిన కార్యదర్శులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండల నూతన ఎంపిడిఓగా పదవీ భాద్యతలు చేపట్టిన జి.భాస్కర్ రావుకు గ్రామ కార్యదర్శులు సోమవారం పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భాస్కర్‌రావు మాట్లాడుతూ గ్రామకార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. పంచాయతీలు అభివృద్ధి చెందాలి అంటే గ్రామ కార్యదర్శులే కీలకం అన్నారు.

వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ఎంపీడిఒ కి వినతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్ కోట పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గత ఐదు సంవత్సరాల పాటు ప్రభుత్వానికి ప్రజలకు వివిధ సేవలు అందించినటువంటి వాలంటీర్ లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ఎంపీడీవో సతీష్ కు పట్టణ వాలంటీర్లు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం సేవలను నేరుగా ప్రజలకు తీసుకువెళ్లేటువంటి వాలంటరీ వ్యవస్థని తిరిగి కొనసాగించాలని గత నాలుగు నెలల జీతాన్ని ప్రభుత్వం చెల్లించాలని వాలంటీర్ల సంఘం కోరడమైనది ఈ కార్యక్రమంలో పట్టణ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు కే జోగారావు, ప్రధాన కార్యదర్శి చిప్పాడ అప్పారావు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పాస్టోచైర్మన్ ఎల్ సాయిశ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులకుసన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు తక్షణమే చేపట్టాలన్నారు. బోధనకు ఆటంకం కలుగుతున్న విద్యారంగానికి సంబంధించిన యాప్ లను రద్దు చేయాలన్నారు. జీవో నెంబర్ 117 రద్దుచేసి మెడికల్ రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డి శ్యామ్ తదితర ఎస్టియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ ఉప సర్పంచ్, వార్డు నెంబర్లకు 9,10 తేదీల్లో శిక్షణ

విశాలాంధ్ర -బాడంగి: మండలంలో ఉన్న 25 పంచాయతీలు ఉప సర్పంచ్ లకు, ఆయా పంచాయతీలో ఉన్న ఇద్దరు వార్డ్ మెంబర్లకు, ఈనెల 9, 10 తేదీలలో మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో శంబంగి రామక ృష? తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలన పరమైన అంశాల పై ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్యంగా పారిశుధ్య పనులు మెరుగు పడేందుకు తీసుకోవలసిన చర్యలను శిక్షణలో తెలియజేయనున్నామన్నారు. వీధి దీపాలు. స్మశాన వాటిక వంటి అంశాలపై గ్రామ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం కు విధిగా అందరూ హాజరు కావాలని కోరారు..

భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

ఆర్డీవో కు సూచించిన ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర చీపురుపల్లి : చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏ విధమైనటువంటి భూసమస్యలు అపరిష్కృతంగా ఉండరాదని, పెండింగ్లో ఉన్న సమస్యలన్నిటిని సత్వరమే పరిష్కరించేలాగా చర్యలు చేపట్టాలని చీపురుపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు ఆర్డీఓ బుత్తుల వెంకట సత్యవాణి కి సూచించారు.. చీపురుపల్లి నూతనఆర్డీఓ గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం చీపురుపల్లి శాసన సభ్యులు . మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట రావు ని చీపురుపల్లి ఆర్డీవో బుత్తుల వెంకట సత్యవాణి మర్యాద పూర్వకంగా కలసిన పుష్పగుచ్చము పువ్వుల మొక్కను అందజేసారు. ఈ సందరరేగా కిమిడి మాట్లాడుతూ చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోగల అన్ని మండలాల నుంచి అపరిష్కృతముగా మిగిలి ఉన్నటువంటి భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన సూచించారు. పాస్ పుస్తకాలు జారీలోనూ, వారసత్వ భూములు వారసులకు బదలాయింపులను ఏ విధమైన వివాదాలు లేనప్పుడు వెంటనే అర్హులైన వారికి కొటేషన్లు త్వరితగదను చేపట్టాలని ఆయన అన్నారు. రెవెన్యూ విభాగంపై ప్రజలకు మంచి అభిప్రాయం కలిగేలా అధికారులు చర్యలు ఉండాలని ఆయన అన్నారు. చెరువు గరాలే గెడ్డ వాగులు, ఇతర ప్రభుత్వ భూములు ఆక్రమణలకు తావు లేకుండా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు.

బాధితుల సమస్యలను చట్ట పరిధిలో తక్షణమే పరిష్కరించాలి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, పరిష్కారానికి చట్ట పరిధిలోచర్యలు చేపట్టి, న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో 48 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూ. తగాదాలకు సంబంధించినవి 21, కుటుంబ కలహాలకు సంబంధించి 3 ఫిర్యాదులు, మోసాలకు పాల్పడినట్లుగా 11 ఫిర్యాదులు, ఇతర విషయాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్నచర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బి సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి ఎస్ఐ రాజేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతం ఇంజనీరింగ్ కళాశాలో జరుగుతున్న కంబైండ్ యాన్యువల్ ట్రెనింగ్ క్యాంప్ (సి ఎ టి సి)లో, మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగాహన సదస్సు జరిగింది. విశాఖపట్నంలోని గ్రీన్ వాలీ పునరావాస కేంద్ర వ్యవస్థాపకురాలు ఉమా రాజ్ ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని, ఎన్.సి.సి క్యాడెట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, "మాదక ద్రవ్యాల వినియోగం నేటి యువతలో తీవ్ర సమస్యగా మారిందని దీనివల్ల వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడతాయన్నారు. యువత భవిష్యత్తు ఎంతో విలువైనదని అందుకే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని" సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కమాండెంట్ తాపస్ మండల్, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ పల్లవి వర్మ, సత్యా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామ్మూర్తి, సుబేదార్ మేజర్ అనిల్, మరియు ఇతర ఎన్.సి.సి అధికారి సిబ్బంది, మేజర్ శ్రీనివాసరావు, కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ కృష్ణకిషోర్, దినేష్, లక్ష్మి, ప్రశాంత్, సతీష్, సత్యనారాయణ, మహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ క్యాంప్‌లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి సుమారు 500 మంది ఎన్.సి.సి క్యాడెట్స్ పాల్గొన్నారు.

పంచాయతీలు 14ఏళ్ల నుండి అప్ గ్రేడేషన్ జరగక, పంచాయతీ కార్యదర్శుల ఇక్కట్లు

విశాలాంధ్ర-మెరకముడిదాం: ప్రస్తుతం ఉద్యోగులందరికీ బదిలీలు జరుగుతున్నాయి. అయితే పంచాయతీ కార్యదర్శులు పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది. బదిలీలకు ధరఖాస్తు చేసినప్పుడు పంచాయతీల గ్రేడ్ ల ప్రకారమే బదిలీలు జరుగుతాయని గానీ సొంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వరని గానీ తెలియజేయలేదు. కానీ బదిలీలు ఈ రెండింటి ప్రాతిపాధికనే చేయడం వలన కార్యదర్శులు తీవ్రంగా నష్టపోయారు. సమస్య కి ప్రధాన కారణం పంచాయతీరాజ్ శాఖలో ఎన్నడూ లేని విధంగా గ్రేడ్ ల ప్రకారం బదిలీలు చేయడం హర్షించదగ్గ విషయమే! కాకపోతే ఇది వరకు చేసిన గ్రేడ్ ల అప్ గ్రేడేషన్ అస్తవ్యస్తంగా చేయడం వలన అధిక జనాభా మరియు ఆదాయం కలిగిన పంచాయతీలు గ్రేడ్ 5 పంచాయతీల గాను, అల్ప ఆదాయం మరియు జనాభా కలిగిన పంచాయతీలు గ్రేడ్ 3,4 అని తప్పుగా చేసేసారు. అది కూడా 2010 లో చేశారు. వాస్తవంగా నిబంధనలుని అనుసరించి ప్రతీ 3 సంవత్సరాలు కొకసారి రాష్ట్రం ఆ జిల్లాలలో వున్న ఆయా గ్రామ పంచాయతీలను జనాభా ఆదాయం ఆధారంగా ఆఫ్ గ్రేట్ చేయాలి .కానీ నేటికీ 14 సంవత్సరాలు గడుస్తున్నా అప్ గ్రేడ్ చేసిన పాపాన పోలేదు. కానీ ఈ 14 ఏళ్ళ లో 2014,2018,2020 ల లో ఏపీ పి ఎస్ సి ద్వారా గ్రేడ్ -4 మరియు 2019 లో సచివాలయ నోటిఫికేషన్ ద్వారా గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు అధిక సంఖ్య లో నియమింపబడ్డారు. పంచాయతీలు అప్ గ్రేడ్ చేయని కారణంగా వీరు ఒక్క ప్రమోషన్ కి కూడా నోచుకోకుండా అలానే ఉండిపోయారు. పంచాయతీ గ్రేడ్ లు అలానే ఉండడం కార్యదర్శులు నియామకాలు పెరగడం వలన పోస్టింగ్ స్థానాలకు వెతుక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. దూరం స్థానాలకు పోవాల్సి వచ్చింది. కానీ ఇతర జిలాల్లో అప్ గ్రేడేషన్ జరగడం వలన వీరితో జాయిన్ అయిన వారు వీరికి మించిన గ్రేడ్ లో పనిచేస్తూ, ఇంటికి చేరువగా మరియు జోనల్ పోస్ట్ ప్రమోషన్ లిస్ట్ లో వీరికంటే ముందు ఉంటున్నారు. పరిష్కార సూచన తక్షణమే విజయ నగరం జిల్లా లో వున్న అన్ని గ్రామ పంచాయతీ లను జనాభా & ఆదాయ ప్రతిపధికన అప్ గ్రేడేషన్ చేసినట్లు అయితే పంచాయతీ ల గ్రేడ్ లు మారడం వలన పంచాయతీ కార్యదర్శులకు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితులు ఉండేవి కావు వారి వారి సీనియారిటీ ప్రకారం అనుకూల పోస్టింగ్స్ తో పాటు ప్రమోషన్ లు కూడా వస్తాయి. వాస్తవంగా ఇలా చేసిన తరువాత బదిలీలు చేసి ఉంటే బ్రహ్మాండంగ ఉండాల్సింది అని పలువురు ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఏ శాఖ లో లేనన్ని గ్రేడ్ లు ఒక్క పంచాయతీరాజ్ శాఖ లోనే ఉన్నాయి. ఇదివరకు 4 గ్రేడ్ ల పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-4) ఉండేవారు. అవి చాలవన్నట్టు గత ప్రభుత్వం ఉన్న 4 గ్రేడ్ ల కుదించక పోగా అదనంగా మరో 2 గ్రేడ్ లు స ృష్టించింది (గ్రేడ్ 5,6). దేంతో పంచాయతీ కార్యదర్శి గా నియమింపబడినవారు పంచాయతీ కార్యదర్శులుగానే రిటైర్ అయ్యే పరిస్థితి దాపురించింది. కావున ప్రభుత్వం చొరవ తీసుకొని ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రామ కార్యదర్శులను పంచాయతీలను పెండింగ్ వున్న అప్ గ్రేడేషన్ మరియు గ్రేడ్ల సంఖ్య ను కుదించి వారి పరిష్కరించ వలసిందిగా ప్రభుత్వాన్ని జిల్లా అధికారులను కోరడం అయ్యింది.

మండల రీసర్వే డిటిగా రెడ్డి భవాని

విశాలాంధ్ర-వంగర: వంగర మండల రీసర్వే డిటీగా రెడ్డి భవాని సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు. అంతే కాకుండా వంగర మండల సర్వేయర్ గా నాగేశ్వర రావు ఈ రోజు జాయిన్ అయ్యారు. ఇక్కడ ఇంతవరకూ రీసర్వే డిటీగా పనిచేసిన ఈశ్వర రావు ను రాజాం తహశీల్దార్ కార్యాలయం నకు డిటిగా బదిలీ కావటంతో, రాజంలో సీ ఎస్ డిటీగా పనిచేస్తున్న రెడ్డి గంగా భవాణిని వంగర రీ సర్వే డిటీగా ఇక్కడ నియమితులయ్యారు. అదేవిధంగా ఇక్కడ పనిచేసిన మండల సర్వే యర్ గత మూడు నెలల క్రితమే బదిలీ కాగా, ఇక్కడ ఇంతవరకూ మండల సర్వేయర్ పోస్ట్ ఖాలీగా ఉంది. సోమవారం ఇక్కడ నియమించిన మండల సర్వే రుగా చేరారు.

హైవే రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోళ్ళ, మాజీ ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బొద్దాం గ్రామానికి చెందిన యువ నాయకుడు జనపరెడ్డి హరిబాబు నియోజక వర్గంలోని లక్కవరపుకోట మండలం సంతపేట దరి పిల్లా అగ్రహారం హైవే రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హైవే రెస్టారెంట్ ను ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావులు వేర్వేరు సమయాల్లో వేర్వేరు హోళ్ళను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మాట్లడుతూ నేటి యువత ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహ పడకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లడుతూ ఎంచుకున్న వ్యాపారాన్ని ఇష్టంగా నడుపుకొని నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ అందరి మన్ననలను పొంది లాభాల బాటలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, పలువురు టీడీపీ వైసీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి : విధాన్ సే సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు జాతీయ మహిళా కమిషన్ మరియు జాతీయ న్యాయ సేవధికార సంస్థ వారి ఆధ్వర్యంలో మండల న్యాయ సేవ సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ అధ్యక్షతన మండల అభివ ృద్ధి కార్యాలయంలో సోమవారం ఉచిత న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పథకాల అమలు కోసం స్థానిక ఉన్న కార్మిక శాఖ కార్యాలయములకు వెళ్లి సంప్రదించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు పనిలో ప్రమాదాలు జరిగితే కార్మికులకు రావలసిన నష్టపరిహారం ఏ విధంగా పొందవచ్చు అవగాహన కల్పించారు. అనంతరం మహిళల చట్టాలు హక్కుల కోసం అవగాహన కల్పించారు. వివిధ కేసుల్లో జైల్లో ఉన్న ఖైదీలకు మండల న్యాయ సేవా సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవలను అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అనంతరం మండల న్యాయ సేవా సంస్థ ప్యానల్ న్యాయవాది లక్ష్మీ దీపావళి పలు నాయక్ చట్టాల పైన అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఐసిడిఎస్ సిడిపిఓ జాగాన విజయలక్ష్మి, మండల అభివ ృద్ధి అధికారి రవికుమార్, కార్మిక శాఖ అధికారి శంకరరావు , అధిక సంఖ్యలో మెప్మా సిబ్బంది, గ్రామ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఎఆర్‌పేటలో వైభవంగా దుర్గమ్మ శాంతి హోమం

విశాలాంధ్ర-జామి: మండలంలోని అన్నంరాజుపేటలో నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో సోమవారం అమ్మవారి శాంతి హెూమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు ఎన్నింటి అప్పలరాజు, మాజీ సర్పంచ్ ఎన్నింటి మంగ దంపతులచే ఆలయ పురోహితులు సాయి ఈహెూమం చేయించారు. హెూమంను వీక్షించేందుకు గ్రామంలోని అనేకమంది భక్తులు తరలి వచ్చారు. ఈసందర్భంగా ఎన్నింటి దంపతులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది నవరాత్రులను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా 5వ రోజున శాంతి హెూమం చేస్తామని తలిపారు. లోకకళ్యాణార్థం ఈహెూమం చేయడం జరుగుతుందన్నారు.

భీమసింగిలో కొనసాగుతున్న అన్నధాన కార్యక్రమం

మండలంలోని భీమసింగిలో ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ9 రోజులు మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 5వరోజు సోమవారం అన్నధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీను సిద్దాంతి ఆద్వర్యంలో జరుగుతున్న ఈకార్యక్రమానికి గ్రామానికి చెందిన పెద్దలు, యువత, మహిళలు విశేషంగా మద్దతుగా నిలిచారు.

రామభద్రపురాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యం

కూరగాయల మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే బేబీ నాయన భూమి పూజ

విశాలాంధ్ర-రామభద్రపురం : రామభద్రపురాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యం అని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. సోమవారము మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ అభివ ృద్ధి కొరకు పది లక్షల రూపాయలు నిధులతో స్థానిక సర్పంచ్ఈ రవ్వా ఈ శ్వరరావు ఉపసర్పంచ్ చింతల రామక ృష్ణల తో కలసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నిధులతో వర్షాకాలంలో మార్కెట్ అంతా బురదమయం కావడంతో రైతుల సౌలభ్యం కొరకు ప్లాట్ ఫారం నిర్మించడం జరుగుతుందని అన్నారు. అలాగే మార్కెట్కు వచ్చేవారి దాహార్తి తీర్చడానికి తాగునీరు సౌకర్యం కల్పించబడుతుందని అన్నారు. అనంతరం యాత వీధి, గొల్ల వీధి, గూడెపు వీధి, కని మెరక వీధి, కోనేరు వీధి ప్రాంతాలకు జలజీవన్ మిషన్ నిధుల్లో భాగంగా ఆరున్నర లక్షలతో 40 కొత్త కొళాయి కనెక్షన్ లు ఏర్పాటు చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే 25 లక్షల రూపాయలతో ఇటీవల నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జూనియర్ ఇంజనీర్ రమేషు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీను తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి చింతల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కరణం విజయభాస్కర్, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్లంకిలో సమస్యలను పట్టించుకోరా ?

ప్రశ్నిస్తున్న బల్లంకి గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బల్లంకి గ్రామంలో వీధి లైట్లు సరిగా వెలగవు, కొలాయిల ద్వారా సక్రమంగా నీటిసరఫరా జరగడం లేదు.పారిశుధ్యం కూడా అంతంత మాత్రమే.పంచాయతీ కార్యదర్శిగా గ్రామానికి వచ్చిన సందరాలే లేవు. ఎక్కడ ఉన్నారో ఏమీ చేస్తున్నారో గ్రామస్తులకు తెలియదు. సర్పంచ్ సంగతి పక్కన పెడితే పంచాయతీ కార్యదర్శిగా గ్రామ సమస్యలను పట్టించుకోరు. ఎంపిడిఓకు చెప్పినా పట్టించుకోవడం లేదు.ఎస్సీ కాలనీలో త్రాగునీటి కొలాయిలు లీకై నీరు వ ృధాగా పోతోంది. లైట్లు వెలగక రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామ సందర్శన చేసి సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం క ృషి చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

మండల జనసేన అధ్యక్షుడు సుంకరి భరోసా

విశాలాంధ్ర -వేపాడ: ఎన్డీయే ప్రభుత్వంలో పేద ప్రజలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు క ృషి చేస్తానని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన జనసైనికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసైనికులు ఐకమత్యంగా ఉండి ప్రజల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, ఎక్కడ సమావేశం పెట్టినా తాను హాజరై సహకారం అందిస్తానని చెప్పారు.కొత్తవలస మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రవికుమార్ మాట్లడుతూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సంకల్పంతో జనసైనికుల కుటుంబాలకు కూడా ప్రభుత్వ పథకాలు అందించేందుకు నేను కూడా క ృషీ చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాల జనసైనికులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న సిరిమాను

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఉత్తరాంధ్ర పండుగగా చెప్పుకునే విజయ నగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు . ఈ నెల 15న జరగనున్న పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం కోసం వడ్రంగులు నిరంతరం శ్రమిస్తున్నారు. అరవై అడుగుల పొడువున్న చింతచెట్టును పదమూడు మంది వండ్రంగులు సిరిమానుగా మలుస్తున్నారు. విజయదశమి తరువాత వచ్చే మొదటి మంగళవారం రోజున అమ్మవారి సిరిమాను ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 14వ తేదీన అమ్మవారి తొలేళ్ల ఉత్సవం జరగతుండగా, 15న సిరిమాను సంబరం జరగనుంది. సిరిమాను సంబరానికి అమ్మవారి సిరిమాను రథం పనులు జరుగుతున్నాయి. ప్రతీ ఏడాది అమ్మవారు సుమారు అరవై అడుగుల పొడవైన సిరిమాను పై అధిష్టించి, పురవీధుల్లో ఊరేగుతుంటుంది. దీనినే సిరిమాను సంబరం అంటారు. ప్రధాన అర్చకుడు బంటుపల్లి వెంకట్రావు కలలో అమ్మవారు కనిపించి చుట్టుపక్కల ప్రాంతాల్లో తన సిరిమాను కోసం కావల్సిన ఎత్తైన చింత చెట్టు ఎక్కడ ఉందో తెలియజేస్తుంది. దీంతో ఆలయ అర్చకుడు, అధికారులు ఆ చింతచెట్టును గుర్తిస్తారు. అనంతరం ఆ చెట్టును తొలగించి విజయనగరం తరలించి సిరి మానుగా మలుస్తారు. ఈ సంప్రదాయం వందల ఏళ్లుగా కొనసాగుతూ వస్తుంది. ఈ ఏడాది డెంకాడ మండలం తాడి వాడ గ్రామంలో చింత చెట్టును గుర్తించారు. దానిని విజయనగరంలోని పూజారి ఇంటి వద్దకు తరలించి, అక్కడ సిరిమానును ముస్తాబు చేస్తున్నారు వండ్రంగులు. ఈ ఏడాది ఈ సిరిమాను పొడవు అరవై అడుగులుగా నిర్ధారించారు. ప్రస్తుతం వండ్రంగులు చింతచెట్టు సిరి మానుగా తయారు చేసే ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఈ నెల 15వ తేదీలోగా పనులు పూర్తిచేసి, అమ్మవారి సిరిమాను జాతరకు సిద్ధం చేస్తున్నారు. సిరి మానుకు ముందు సంప్రదాయబద్దంగా తిరిగే తెల్ల ఏనుగు, అంజలి రధాలు కూడా ముస్తాబవుతున్నాయి. లక్షలాది మంది భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పనులను పర్యవేక్షిస్తున్నారు. ..

నవోదయ పాఠశాలలో సోయిల్ స్కూల్ హెల్త్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం కిల్తం పాలెం జోహార్ నవోదయ విద్యాలయం స్కూల్ హెల్త్ ప్రోగ్రాంను విజయనగరం అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ అకాడమీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్షలు అనగా మట్టి నమూనా ఎలా తీయాలి ఎందుకు తీయాలి దాని యొక్క ఉపయోగాలు. భూసార పరీక్ష కేంద్ర విభాగం కేంద్ర విభాగం వారు ఏవో లేవా వాణి ఫీల్డ్ నందు నమనాతీసి చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్తవలస ఏ డి ఏ ఎల్ విజయ ఆత్మ సిబ్బంది మరియు ఏవో లివవాణి, విఏఏ సుమ ,తేజ పాల్గొనడం జరిగింది.

గృహ నిర్మాణాలపై అదనపు భారం

రాతి క్రషర్లకు తగ్గిన వ్యాపారం
లబోదిబో మంటున్నక్వారీలు క్రషర్ల యజమానులు
అదనపు భారాన్ని భరించలేకపోతున్న నిరుపేద కుటుంబాలు

విశాలాంధ్ర-వేపాడ: రాతి క్వారీలు క్రషర్లకు సంబంధించి గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగానే అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోంది. మెరుగైన పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం వైసీపీ విధానాలనే అమలు చేస్తున్న నేపథ్యంలో ఇళ్ళ నిర్మాణం చేపడుతున్న పేద ప్రజలు పెరిగిపోయిన ముడి సరుకుల ధరలకు విల విలలాడి పోతున్నారు.రాతి క్వారీలు క్రషర్లకు సంబంధించి రాష్ట్రమంతా ఒకే విధానం అమలు చేయాల్సి ఉండగా విజయనగరం జిల్లాలో ఒక విధానం, పక్కన ఉన్న అనకాపల్లి జిల్లాలో మరొక విధానం అమలు చేస్తున్న నేపథ్యంలో రాతి క్వారీలు క్రషర్ల యజమానులు కూడా వాటిని మూసుకోవడమే మేలు అన్న చందంగా ఆలోచనలో పడ్డారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని వావిలపాడులో ఐదు రాతి క్రషర్లు, వీలుపర్తి రెవెన్యూలో రెండు, సోంపురం రెవెన్యూలో సుమారు ఏడు క్రషర్లు ఉండగా ఏళ్ల తరబడి వ్యాపారాలు చేస్తూ రోడ్లకు ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన రాతి పిక్క సరసమైన ధరలకు అందిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రాక్టర్ పిక్కధర (నాలుగు టన్నులకు)2200 రూపాయలు క్రషర్లకు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం అదే ట్రాక్టర్ పిక్కకు అదనంగా వెయ్యి రూపాయలు చొప్పున వసూలు చేస్తూ అందుకోసం చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది.వైసీపీ హయాంలో పేద ప్రజలు ఇళ్ల

నిర్మాణం కోసం పడరాని పాట్లు పడ్డారు. అయితే ఈ అదనపు భారాన్ని మోపిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధానం అమలు చేయాల్సి ఉండగా విజయనగరం జిల్లాలో మాత్రమే అమలు చేస్తూ పక్కనున్న అనకాపల్లి జిల్లాలో మాత్రం పాత విధానం అమలు చేస్తుండడంతో రాతి పిక్క కొనుగోలు దారులు అదనపు భారం భరించలేక పొరుగు జిల్లాకు క్యూ కడుతున్నారు. దాంతో విజయనగరం జిల్లాలోని క్వారీలు క్రషర్లు మూత పడే దిశకు చేరుకున్నాయి. వ్యాపారాలు లేకపోవడంతో క్వారీలు క్రషర్లును మూసుకుందామన్న ఆలోచనలకు యజమానులు వచ్చారు. ఇంతలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగా విధానాలు మార్చి జనరంజక పాలన అందిస్తారని అంతా భావించారు.అనుకున్న విధంగా మూడు నెలల పాటు చెక్ పోస్టులను ఎత్తివేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇంతలోనే ఏమయిందో ఏమో మళ్లీ వైసీపీ ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తుండడంతో ఇటు ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు, అటు రాతి క్రషర్లు యజమానులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. దాంతో వారంతా ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పునరాలోచన చేసి రాతి పిక్కకు అదనపు భారాన్ని తొలగించాలని ఇరువర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

కొచ్చెర్ల గౌరమ్మ కుటుంబభ్యులను పరామర్శ

విశాలాంధ్ర-వంగర : కొచ్చెర్ల గౌరమ్మ కుటుంబసభ్యులను రాజాం నియోజక వర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి పరామర్శించారు. మండలంలోమెట్టమగ్గూరు గ్రామానికి చెందిన గౌరమ్మ ఆదివారం నాడు గ్రామం లో మరణించారు.ఈ విషయం తెలుసుకొన్న మజ్జి సోమవారం ఇక్కడ కు వచ్చి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని గణపతి తెలిపారు.

వంగర నూతన ఎం అర్ ఐ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-వంగర : వంగర మండలరెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.ఈ బోనెల రామారావును సోమవారం వీఆర్ఏల మండలసంఘ ప్రెసిడెంట్ వై. అప్పలస్వామి తదితర వంగర మండల వీఆర్ఏలు ముందుగా ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి బొకెను అందజేసి, అనంతరం ఆయన్ని దుశ్శాలుతో సన్మానించారు. ..

అంగన్వాడి సెంటర్ కి టేబుల్ ఫ్యాను(స్టాండ్) వితరణ

విశాలాంధ్ర-డెంకాడ: మండల కేంద్రంలోని డెంకాడ గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ కి సోమవారం (ఒక ప్రముఖవిద్యావేత్త) టేబుల్ ఫ్యాన్ (స్టాండ్) నీ వితరణగా ఇచ్చారు ఈ ఫ్యానుని జనసైనికుల ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్ర సిబ్బందికి అందజేశారు ఈ ఫ్యాన్ ని తీసుకున్న అంగన్వాడి సెంటర్ సిబ్బంది ఆ ప్రముఖ విద్యావేత్తకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

సోమవారం ఎమ్ డిఓ రాంబాబును కలిసిన విఆర్వోల బృందం

విశాలాంధ్ర-తెర్లాం: ఎమ్ డి ఓ కార్యలయం లో వి ఆర్వోల బృందం సోమవారం ఎమ్డిఓ ఆర్. రాంబాబు ను మర్యాదపూర్వకంగా కలసి సాలువ కప్పి, పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో వి ఆర్వో అధ్యక్షుడు ఎస్. నర్సుంనాయిడు, శ్రీనివాస్, రవి, నాగరాజు, రాము, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం: కంది చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గం నెల్లిమర్ల మండలం అల్తిపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామలయం అభివృద్ధి కొరకు 25,000 (ఇరవై ఐదు వేలు) ఆలయ కమిటీ పెద్దలకు విరాళం అందజేసిన నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అందరికీ సమాన అవకాశాలు కల్పించే విద్యా విధానం రావాలి

సిటియు విసి టీవీ కట్టిమని

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :అందరికీ సమాన అవకాశాలు కల్పించే విద్యా విధానం రావాలని కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ టీవీ కట్టిమని అన్నారు సోమవారం ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 20వ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభల్లో భాగంగా రెండో రోజు కార్యక్రమంలో టీవీ కట్టిమని మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి ఉపాధ్యాయులే కారణమన్నారు. సమాజ మార్పుకు సమాజ శ్రేయస్సుకు కృషి చేసే ఉపాధ్యాయుడే సమాజ నాయకులు అన్నారు గిరిజన ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు విద్యపై ఆసక్తి పెరిగేలా చూసుకోవాలన్నారు. అనంతరం జతిన్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పూర్వ నాయకులు మార్పు బాలక ృష?మ్మ చిన్నపాటి ప్రముఖ ఆర్థిక నిపుణులు బి అప్పారావు, సి ఎస్ ఎన్ మూర్తి, ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయ రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తం

పగటిపూటి కూడా నిరంతరం వెలుగుతున్న లైట్లు

విశాలాంధ్ర-వంగర: మండలంలో చాలాగ్రామాల్లో వీధి దీపాలు నిత్యం పగలు,రాత్రి అనేతేడాలేకుండా విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఉన్నటువంటి వీధి దీపాలు వెలగక కటిక చీకటి కమ్ముకుంటోంది. వాటిని వెలగించడం, ఆర్పడంలో ఎవ్వరూ పట్టించు కోక పోవటం,సరైన పద్ధతులు పాటించకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారింది. మండలంలో ఏదో గ్రామాల్లో తప్ప అన్ని గ్రామాల్లో వీధి దీపాలు వెలగటం వల్ల ఇటు వీధిదీపాయలు పాడవ్వటమేకాక, ప్రభుత్వం అభివృద్ధి కేటాయించిన లక్షలాది గ్రామ పంచాయతీ నిధులు విద్యుత్ చార్జీల రూపంలో వృథం అవుతున్నప్పట కీ పట్టించు కోవటం లేదన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లోవీధి దీపాల వైర్లు విద్యుత్ స్తంభాల వద్ద లేకపోవడంతో అక్కడ స్విచ్ కంట్రోల్ ఉన్నట్లు అధికారులు చెప్తున్నప్పటికీ వాటిని సకాలంలో ఆపు చేయటంలేదు.ముఖ్యంగా విద్యుత్ వీధి దీపాలు సాయంత్రం 5.30 నుంచి ఉదయం 6.30 గంటల వరకు వెలగాల్సి ఉండగా మండలంలో ఉన్నటువంటి 29 గ్రామ పంచాయతీలో ఉన్నటు వంటి 37 గ్రామాల్లో సగానికి పైగా గ్రామాల్లో సమయపాలన పాటించడం లేదు.కొన్ని గ్రామాల్లో సాయంత్రం 6 దాటినా వీధీ దీపాలు వెలగడం లేదు.దీనికి కొన్నిగ్రామా ల్లో వీధి దీపాలుపాడవ్వటమే కారణంగా చెప్పక తప్పదు. గ్రామసర్పంచులు, ఎలక్ట్రీషియన్లు, సచివాలయంలో సెక్రటరీలు వీధి దీపాలు నిర్వహణ చూడా ల్సిన అవసరం ఉంటుంది.అయితే వారు పట్టించు కొన్న దాఖలాల్లేవు. వీది దీపాలకు మరమ్మతులకు గురైతే, వాటికి అవసరమైన మరమ్మతులు చేయాలి, కానీ క్షేత్రస్థాయిలో అది జరగడం లేదు. దీపాలు ఊడి వేలాడుతున్నా సిబ్బంది పట్టించుకోవడంలేదు. మండలంలో నిత్యం వీది దీపాలు కొండచాకరాపల్లి తలగాం, మ ద్దువలస, నీలయ్య వలస,అరసాడ,రాజుల గుమ్మడ,రాజులగుమ్మడ, కొప్పర, కొప్పరవలస,

ఎం.శ్రీతారంపురం, సంగాం, తదితర గ్రామాల్లో పగల,రాత్రి వీది దీపాలు వెలుగు తూ ఉండటం కనిపిస్తుంది. మండలంలో గ్రామాల్లో వీదుల్లో గత కొన్నేళ్లుగా వీధిదీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నాపట్టించుకోవటం లేదన్న ఆరోపణలు న్నాయి.సంబంధిత సిబ్బంది కల్పించుకొని నిత్యం వీది దీపాలు వెలగకుండా చూసి, పాడైన వీదిలైట్లుకు బదులు కొత్త లైట్లు,లేనిచో తగిన మరమ్మతులు చేసి ప్రజలకు బ్బందుల కు గురికాకుండా చూడ వలసిన బాధ్యత ఉంది.

బాబు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే...

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-రామభద్రపురం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా ప్రజలకు అమలు చేయవలసిందేనని జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సోమవారము మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినప్పటికీ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా సూపర్ ఫిక్స్ హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ప్రజలు బాబుని గద్దించటానికి రెడీగా ఉన్నారని అన్నారు. ఒకపక్క నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయని ధరలను అదుపు చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. నాయకులు తెలుగు తమ్ముళ్లు ఎక్కడికి అక్కడ కుమ్ములాడుకోవడం దారుణమని అన్నారు. లడ్డు పేరుతో వెంకటేశ్వర స్వామి నీ రాజకీయాలలోకి లాగడం చాలా దారుణమని అన్నారు. రాష్ట్రాన్నిఅభివృద్ధి చేయలేక ప్రజలను తప్పుదారి పట్టించడం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు. రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు అమ్మబడి, విద్యా దీవెన వసతి దీవెన వంటి మంచి పథకాలను ఈ ప్రభుత్వము పక్కన పెట్టడం చాలా దారుణమని అన్నారు. ఒక్క పింఛను ఇస్తే సరిపోదని గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన అన్ని పథకాలను ఈ ప్రభుత్వము

కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణరావు, జడ్పిటిసి సరస్వతి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

12వ వేతన సవరణ కమిషన్ ని తక్షణమే నియమించాలి

- దసరా కానుకగా మధ్యంతర భృతిని ప్రకటించాలి
- ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు.జె సి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయ ,పింఛను దారులకువేతనాల సవరణకు కు సంభందించి 12 వ పే రివిషన్ కమిషన్ ని తక్షణమే నియమించాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు జె సి రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. 12 వ పి అర్ సి ని జులై ఒకటి 2023 నుండి అమలు చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం పి అర్ సి ని ఏర్పాటు చేసి సంవత్సర కాలంలో నివేదిక ఇవ్వాలని ఆదేశించినా అందుకు అవసరమైన వసతులు, సిబ్బందిని సమకూర్చక పోవటం తో ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకుండా నియమింపబడిన కమిషన్ రాజీనామా చేసిందన్నారు. 12 వ పి అర్ సి ని 2023 జులై నుండి అమలు చేయాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం వెంటనే వేతన సవరణ సంఘాన్ని నియమించాలని 20శాతం మధ్యంతర భృతిని దసరా కానుకగా ప్రకటించి 2024 జులై నుండి చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బకాయిపడిన డి ఏ లను చెల్లించాలన్నారు. వైద్య ఖర్చులకు, గృహ నిర్మాణాలు , వివాహాలు కొరకు అత్యవసరంగావినియోగించుకొనేందుకు దాచుకున్న పి ఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ కు దరఖాస్తు చేసి 6 నెలలు గడుస్తున్నా నేటికి మంజూరు చేయక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వంవెంటనే నిధులు విడుదల చేయాలని వారు కోరారు.

ఘనంగా ఖాదర్ బాబా జయంతోత్సవం

విశ్వశాంతికై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు..

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సూఫీ సెహన్షా హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ ఔలియా ర.అ. వారి 128 వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన జయంతోత్సవ వేడుకలు బాబామెట్ట ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ లో సోమవారం ఘనంగా జరిగాయి. హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి కుమారులు, విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి(ధర్మకర్త) డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో చీమలపాడు ఏఏఎంటికే దర్గా దర్బార్ పీఠాధిపతి ముహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గాలో ఖురాన్ పఠనంతో జయంతి వేడుకలు మొదలయ్యాయి. రాష్ట్ర నలుమూలల, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గాలో బాబా వారికి చాదర్ సుగంధ, పరిమళ ద్రవ్యాలు, పూలు, మిఠాయిలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మధ్యాహ్నం దర్బార్ లోని లంగర్ ఖనాలో భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం దర్బార్ లోని ఖాదర్ బాబా ప్రియ శిష్యులు హజరత్ అతావుల్లా బాబా వారి సన్నిధానం నుంచి చీమలపాడు సూఫీ పీఠాధిపతి ఖ్వాజా మొహియుద్దీన్ షరీఫ్ షా, ఖాదర్ బాబా దర్గా దర్బార్ ముతవల్లి ఖలీలుల్లా షరీఫ్ షా లు భక్తులతో కలిసి దప్పు వాయిద్యాలు, ఫకీర్ మేళాల సందడితో ప్రత్యేక చాదర్, సుగంధ, పరిమళ ద్రవ్యాలు, పూలు, స్వీట్లు పట్టుకుని మెట్టపై ఉన్న దర్గా షరీఫ్ కు ఊరేగింపుగా వెళ్లి ఖాదర్ బాబా వార్కి వాటిని సమర్పించారు. దర్గాలోని బాబా పవిత్ర సన్నిధిలో విశ్వశాంతికై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు. అనంతరం దర్బార్ లోని లంగర్ ఖానాలో భారీ అన్న న వ మా రా ధ న ను నిర్వహించి, వేలాదిగా తరలి వచ్చిన భక్తులను సంతుష్టికరమైన అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సూఫీ పీఠాధిపతి ఖ్వాజాబాబు సందేశమిస్తూ దేశ సమైక్యతకు, జాతీయ భావనకు, ప్రేమ తత్వానికి, మానవత్వానికి హజరత్ ఖాదర్ బాబా వారు ప్రతీక అని ప్రస్తుతించారు. ప్రజలంతా శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, సూఫీ సెహన్షా హజరత్ ఖాదర్ బాబా వారి ఆశీర్వచనాలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని బాబా వారి సన్నిధిలో ప్రార్థనలు చేశారు.